జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

పద్మాదేవేందర్‌రెడ్డి

కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, (నమస్తే తెలంగాణ)/ మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం వేర్వేరు ప్రకటనల్లో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం సంప్రదాయన్నారు. పండుగను సురక్షితంగా జరుపుకోవాలని కోరుతూ కలెక్టర్ రాహుల్‌రాజ్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షించారు.

డిగ్రీ కళాశాల విద్యార్థినులకు రజత పతకాలు

రజత పతకాలు సాధించిన విద్యార్థినులతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ టోర్నీలో మెదక్ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చి నాలుగు రజత పతకాలు సాధించారు. రాథోడ్ అనిత సౌత్ ఇంటర్ కాలేజ్ టోర్నీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి బుధవారం విలేకరులకు తెలిపారు. యూనివర్సిటీ ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో మెదక్ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అధ్యాపకులు అభినందించారు.

బైక్ అదుపుతప్పి మెట్లకు ఢీకొని వ్యక్తి మృతి

పెద్దశంకరంపేట, అక్టోబర్ 30: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట మండలం మల్కాపురం గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... రేగోడ్ మండలం పెద్దతండాకు చెందిన మేగావత్ రమేశ్, కల్లేర్ మండలం బాచపల్లి తండాకు చెందిన సురేశ్ పెద్దశంకరంపేట నుంచి బైక్‌పై వెళ్తున్నారు. మల్కాపూర్ చౌరస్తా వద్ద బైక్ అదుపు తప్పి ఎదురుగా ఉన్న ఇనుప మెట్లను ఢీకొట్టారు. దీంతో రేగోడ్ మండలం పెద్దతండాకు చెందిన మేగావత్ రమేశ్ (46) అక్కడికక్కడే మృతి చెందాడు. సురేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో దవాఖానకు తరలించారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

-ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

ఓటరుగా నమోదు చేసుకుంటున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 30(నమస్తే తెలంగాణ): జిల్లాలోని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం హవేళీఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పట్టభద్రుల ఎన్నిక ఓటు హక్కు దరఖాస్తును తహసీల్దార్ సింధు రేణుకకు అందజేశారు. గతంలో ఓటు వేసిన అని అలసత్వం వహించకుండా అందరూ కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనతో బీఆర్ఎస్ మండల నాయకులు రామచంద్రా రెడ్డి, మేకల సాయిలు ఉన్నారు.

బాలసదనాన్ని పరిశీలించిన న్యాయమూర్తి

పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న జడ్జి జితేందర్

మెదక్ అర్బన్,అక్టోబర్30: తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ పి.లక్ష్మీశారద సూచనల మేరకు బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ జిల్లా కేంద్రంలోని బాలసదనంను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలసదనంలో ఉన్న పిల్లల చదువు, ఆరోగ్యం, వసతుల గురించి తెలుసుకున్నారు. వంటశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్ రజీమున్నిస్సా బేగం, డీసీపీఓ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

డాక్టరేట్ సాధించిన ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు ప్రవీణ్‌కుమార్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ అన్నపూర్ణశర్మ పర్యవేక్షణలో సామాజిక అంశాలు-వ్యక్తులపై ప్రభావం అంశంపై పరిశోధన చేసినందుకు రాజస్థాన్‌లో జగదీశ్ ప్రసాద్ జబర్మల్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ హుస్సేన్‌తో పాటు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించారు.

కులగణనపై మండల పరిషత్‌లో అవగాహన

సూచనలు చేస్తున్న తహసీల్దార్ నరేశ్

రేగోడ్, అక్టోబర్ 30: మండల ప్రజా పరిషత్‌లో కులగణనపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేశ్, ఎంపీడీవో సీతారావమ్మ సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టీవోటీలుగా ఎంపీఎస్‌వో రమేశ్, సెక్రటరీ సురేందర్ పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీలకు కులగణన ఏవిధంగా చేయాలో సలహాలు సూచనలందించారు.

కాళేశ్వరం కాల్వ నిర్మాణాన్ని రద్దు చేయాలి

ఆర్డీవో మహిపాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

నర్సాపూర్, అక్టోబర్ 30: కాళేశ్వరం కాల్వ నిర్మాణాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం ఆర్డీవో మహిపాల్‌కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వ రీచ్ -2 పూర్తిగా హెచ్‌హెచ్‌డీఏ పరిధి, రీజనల్ రింగ్ రోడ్డు లోపల గ్రామాల్లో ఉన్నందున భవిష్యత్తులో పట్టణీకరణ దిశగా అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. సెమీ అర్బన్‌గా అభివృద్ధి చెందే తమ గ్రామాల భవిష్యత్తు దృష్ట్యా విలువైన భూములను కాల్వ నిర్మాణానికి ఇవ్వడానికి సిద్ధంగా లేమని తెలిపారు. తమకు తగిన న్యాయం చేయాలని ఆర్డీవోను కోరారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

నిజాంపేట: సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి గోవింద్

పెద్దశంకరంపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రఫీకున్నీసా

రామాయంపేట: ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మెదక్ ఆర్డీవో రమాదేవి

- సమగ్రవంతంగా కుటుంబ సర్వే
- రికార్డులు సక్రమంగా ఉండాలి
- సమగ్రవంతంగా కుటుంబ సర్వే

రామాయంపేట, అక్టోబర్ 30: ప్రతి మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నట్లు మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. బుధవారం ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాల్లో అంగన్‌వాడీలతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీవో ప్రారంభించారు. సమగ్ర కుటుంబ సర్వేలో 54 అంశాలు ఉంటాయని, వీటిని పూరించాలన్నారు. రామాయంపేటలోని కేసీఆర్ కాలనీలో రెండో రోజు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లు రికార్డులను సరిగా తయారు చేసి, సెక్టార్ మీటింగ్‌లో అప్పగించాలని ప్రాజెక్టు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సృజన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజినీకుమారి, ఆర్ఐ.రాజు, కమిషనర్ మామిడి దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్, వర్క్‌ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది శానిటర్ ఇన్స్‌పెక్టర్ పోచమ్మల శంకర్ తదితరులు ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, అక్టోబర్ 30: సమగ్ర కుటుంబ సర్వే వివరాలను గోప్యంగా ఉంచుతూ, పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి గోవింద్ అన్నారు. నిజాంపేటలోని రైతువేదికలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి గోవింద్ హాజరయ్యారు. తప్పుల్లేకుండా వివరాలు ఫారంలో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీవో ప్రవీణ్, వార్డెన్ శ్రీనివాస్, ఆర్ఐలు ప్రీతి, ఇమాద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దశంకరంపేట, అక్టోబర్ 30: సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రఫీకున్నీసా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి సర్వేపై శిక్షణ కల్పించారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఇంటింటికీ తిరిగి సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీబాయి, ఎంపీవో విఠల్‌రెడ్డి, తదితరులున్నారు.

కుటుంబ సర్వే పక్కాగా నిర్వహించాలి

కౌడిపల్లి, అక్టోబర్ 30: ప్రతి ఇంటి నుంచి స్పష్టత కలిగిన సమాచారాన్ని సేకరించాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీఏలకు అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి సర్వేపై శిక్షణ కల్పించారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఇంటింటికీ తిరిగి సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్వే సజావుగా జరిగేలా చూడాలి

నర్సాపూర్, అక్టోబర్30: సమగ్ర కుటుంబ సర్వే సజావుగా నిర్వహించాలని ఆర్డీవో మహిపాల్ సూచించారు. నర్సాపూర్ ఎంపీడీవో మధులత ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, తహసీల్దార్ శ్రీనివాస్, మెప్మా పీడీ ఇంద్ర, మేనేజర్ మధుసూదన్, ఏంపీవో శ్రీనివాస్, అంగన్‌వాడీలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి

ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రావు



నిధుల గురించి సీఎం రేవంత్‌రెడ్డికి వివరిస్తున్నఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక ప్రకటన విడుదల చేశారు. మెదక్‌లో ట్రాఫిక్ పెరిగిపోతున్నా దృష్ట్యా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరుతో పాటు హవేళీఘనపూర్, నిజాంపేట, మెదక్ రూరల్, పాపన్నపేట మండలాల్లో నూతన పోలీస్‌స్టేషన్ భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఏడుపాయల దేవస్థానం, పోచారం అభయారణ్యం అభివృద్ధి, కోంటూర్ చెరువు సుందరీకరణ, మెదక్‌లోని మినీ ట్యాంక్‌బండ్ , రాందాస్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, ధ్యాన్‌చంద్ చౌరస్తాల సుందరీకరణ కోసం టీయూఎఫ్ఐడీసీ ద్వారా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి విన్నవించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో పిల్లల పార్క్, షాపింగ్ కాంప్లెక్స్, చర్చి, మెదక్ ఖిల్లా అభివృద్ధి, పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం నిధులు కావాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వైకుంఠధామం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాల పనులు నిలిచిపోయినందున కావాల్సిన నిధులు తక్షణమే విడుదల చేయాలని, జిల్లాలోని బీటీ రోడ్లు బ్రిడ్జిల నిర్మాణం, నాలుగు లైన్ల రహదారి తదితర పనులకు నిధులు కావాలని సీఎంకు తెలుపడం జరిగిందన్నారు. మెదక్ నుంచి సిద్దిపేటకు తరలించిన డ్రగ్స్ అండ్ కెమిస్ట్రీ కార్యాలయాన్ని తిరిగి మెదక్‌కు తరలించాలన్నారు. ఈ సందర్భంగా మెదక్ మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి అందజేశారు. ఇందుకుగాను సీఎం సానుకూలంగా స్పందించి తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రోహిత్‌రావు తెలిపారు.

బాధితులకు న్యాయం చేకూరేలా కొత్త చట్టాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

- కొత్త చట్టాలపై ఒక రోజు శిక్షణ
- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబర్30: నూతన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో నూతన చట్టాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం 2023పై జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇదివరకే శిక్షణ ఇచ్చామన్నారు. జూలై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. విచారణ పద్ధతుల్లో శిక్షల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలిందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

పోలీస్ యాక్ట్ అమలు

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నవంబర్1 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ప్రజాధనాన్ని నష్టం కల్గించే కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలి

వినతి పత్రం అందజేస్తున్న జిల్లా బీసీ సంఘం నాయకులు

రామాయంపేట, అక్టోబర్ 30: బీసీ కులాలకు ఉద్యోగాల్లో, రాజకీయాల్లో యాభై శాతం రిజర్వేషన్లను దామాషా పద్ధతి ప్రకారం కల్పించాలని కోరారు. చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేసిన బీసీ కమిషన్ సభ్యులకు మెదక్ జిల్లా తరపున జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారాం తదితరులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దామాషా ప్రకారం బీసీలు రాష్ట్రలో అత్యధిక స్థాయిలోనే జనాభా ఉంటారని కచ్చితంగా దామాషా ప్రకారం బీసీలకు కచ్చితంగా యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దీంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపడితే అన్ని అంశాలు తెలుస్తాయని అందు కోసం రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలని కమిషన్‌ను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో క్రమశిక్షణ విభాగం అధ్యక్షుడు పోచమ్మల గణేశ్, పట్టణ అధ్యక్షుడు రెడ్డమైన నరేశ్ ఉన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

కొల్చారం: బాధిత కుటుంబానికి బీమా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం, అక్టోబర్ 30: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త యెండుగుల శేఖులు (చైన్‌బ్లాక్) ఇటీవల ఇంటి మరమ్మతులు చేస్తుండగా బిల్డింగ్ పైనుంచి పడి మృతిచెందాడు. బుధవారం మృతుడి భార్య పద్మకు ఎమ్మెల్యే నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో రూ.2 లక్షల పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా చెక్కును అందజేశారు. కొల్చారం బీఆర్ఎస్ నాయకులు కరెంటు రాజాగౌడ్, నింగొళ్ల చెన్నయ్య, పాండ్ర వెంకటేశం, చింతలగారి కృష్ణ, ఆశన్న గారి ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు అంత్యక్రియల్లో..

చిలిపిచెడ్,అక్టోబర్ 30: బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు సోమ్మన్నగారి మాణిక్యరెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. బుధవారం మాణిక్యరెడ్డి పార్థివ దేహానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి అవుల రాజిరెడ్డి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మాన్సూర్, అన్ని పార్టీల మండల నాయకులు నివాళులర్పించారు.

చిలిపిచెడ్: మాణిక్యరెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేటలో..

శివ్వంపేట, అక్టోబర్ 30: మండలంలోని సీతారాంతండా సర్పంచ్ సోనీ రవినాయక్ తల్లి బానోత్ బూలి బుధవారం గుండెపోటుతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోనీ రవినాయక్‌ను పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, చంద్రాగౌడ్, మన్సూర్, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం హాజరయ్యారు.

డిగ్రీ కళాశాలతో పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఎంఓయూ

పోస్టల్ పేమెంట్ బ్యాంకుతో ఒప్పందం చేసుకుంటున్న డిగ్రీ కళాశాల సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో ఎంఓయూ చేసుకున్నట్లు ఇండియన్ పోస్టల్ పేమెంట్స్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెదక్ పోస్టాఫీస్ పరిధిలో ఇంటర్న్‌షిప్ చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. పోస్టల్ డిపార్టుమెంట్ కల్పించే సేవలపై ప్రత్యక్ష అనుభవం కలుగుతుందన్నారు. ఇంటర్నిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇండియన్ పేమెంట్ పోస్టల్ బ్యాంక్ తరపున సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ఇంటర్నిప్ చేసిన విద్యార్థులకు ఉద్యోగవకాసాలు కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, అధ్యాపకుడు శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో మెదక్ ఖ్యాతిని దేశ స్థాయిలో నిలపాలి

జిల్లాస్థాయి విజేతలతో మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్

పాపన్నపేట, అక్టోబర్ 30: విద్యార్థులు క్రీడాల్లో మెదక్ జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలో నిలపాలని డీఈవో రాధాకిషన్ సూచించారు. పాపన్నపేటలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు బుధవారం ముగిస్తాయి. ముఖ్యఅతిథిగా డీఈవో హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో అత్యున్నత స్థాయికి ఎదుగాలని సూచించారు. బాలికల కబడ్డీ పోటీల్లో అండర్ 14 విభాగంలో చేగుంట మండలం మొదటి స్థానం దక్కించుకోగా, అండర్17 కబడ్డీ విభాగంలో కౌడిపల్లి మండలం దక్కించుకుంది. మొదటి స్థానం సాధించింది. ఇందులోఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుంది. కార్యక్రమంలో పీడీ రమేశ్, నాగరాజు, శ్రీనివాస రావు, శ్రీధర్‌రెడ్డి, రమేశ్, చంద్రమోహన్, రవి మాధవరెడ్డి, మధుసూదన్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: సింగూర్ ప్రాజెక్ట్ వద్ద మోటర్ పంపు చెడిపోయినందున మరమ్మతుల దృష్ట్యా గురువారం మెదక్‌లో మిషన్ భగీరథ నీటి సరఫరాలె అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బాధ్యులు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

కలెక్టర్‌ను కలిసిన శ్రీనివాస్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30: మెదక్ మున్సిల్ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి పని చేసిన జానకీరామ్ సాగర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీకి బదిలీపై వెళ్లారు. శ్రీనివాస్ రెడ్డికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ కలెక్టరేట్‌కు వెళ్లి కలెక్టర్ రాహుల్ రాజ్‌కు మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా: మాజీ జడ్పీటీసీ

ఆర్థికసాయం చేస్తున్న మాజీ జడ్పీటీసీ

శివ్వంపేట, అక్టోబర్ 30 : మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో మహ్మద్ వాజిద్‌హుస్సేన్ మృతిచెందాడు. దీంతో వారి కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, గ్రామకమిటీ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

సునీల్‌కుమార్(ఫైల్

పెద్దశంకరంపేట, అక్టోబర్ 30: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట మండలం కమలాపురం గ్రామం గోపాల్‌చెరువులో జరిగింది. ఎస్సై శంకర్ కథనం ప్రకారం పేటకు చెందిన నాందేడ్ సునీల్‌కుమార్, చంద్రశేఖర్ ఇద్దరు మంగళవారం సాయంత్రం కమలాపురం చెరువుగట్టున కూర్చొని మద్యం తాగారు. అనంతరం మత్తులో చెరువులోకి ఈతకు దిగారు. నాందేడ్ సునీల్‌కుమార్ చెరువులో మునిగి మృతి చెందాడు. విషయం తెలిసిన పోలీసులు బుధవారం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సునీల్‌కుమార్ మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలి: ఏఎస్సై



మాట్లాడుతున్న ఏఎస్సై జైపాల్‌రెడ్డి

నిజాంపేట, అక్టోబర్ 30: గ్రామంలోని అన్ని కులాల వారు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని నిజాంపేట ఏఎస్సై జైపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నార్లపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఏఎస్సై మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేశ్,ఎస్సై కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుత్